www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 29, అక్టోబర్ 2024 పేజీలు: 04



# మంత్రి పొంగులేటికి సీఎం రేవంత్ విషెస్..

నేటి ఫోకస్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్:

కాంగ్రెస్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, తరువాత వినిపించే పేరు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిదే.. ఆయన జన్మదినం సందర్భంగా సీఎం రేవంత్ ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు. పుష్ప గుచ్ఛమిచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన మీరు కాంట్రాక్టర్ నుండి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్యే నుండి రాష్ట్ర రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రిగా ఎదిగిన మీరు రాష్ట్రానికి ఎన్నో సేవలందిస్తున్నారని మీరు మీ జీవితంలో మరెన్నో కీలకమైన పదవులు అధిరోహించాలని తెలియజేశారు.

## ఛాంబర్‌కు రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదు

- ఛాంబర్ ఆఫ్ కామర్స్ అభ్యర్థులకు ఏ పార్టీ మద్దతు లేదు..
- ఎమ్మెల్యే ఆశీస్సులూ తీసుకున్నాం..

### నూతన ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు : మచ్చా సురేష్ ప్రకటన



తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 28:

పట్టణంలో కేంద్రంలోని సోమవారం జరిగిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలకు రాజకీయ పార్టీకి సంబంధం లేదు. కొందరు ఎమ్మెల్యే ప్రత్యర్థులకు మద్దతు ఇచ్చారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మేము ఎన్నికల ముందు ఎమ్మెల్యే కలవడం జరిగింది..రాజకీయాలకు అతీతంగా మంచి నాయకుల్ని ఎన్నుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. దానికి అనుకూలంగా సోమవారం ఎన్నిక జరిగింది. కొందరు కావాలనే ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేస్తున్నారు.. ఇది పద్ధతి కాదు.. దయచేసి జరిగిన ఎన్నికకు ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని నూతన ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ అన్నారు.



## పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయం..

జెండా ఊపి సైకిల్ ర్యాలీ ప్రారంభించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వివరాలు 02లో..

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్‌న్యూస్ (జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. పోలీసు అమరుల వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నుంచి పాలిటెక్నిక్ కళాశాల వరకు కొనసాగిన సైకిల్ ర్యాలీని ఆయన జండా ఊపి ప్రారంభించారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధులు నిర్వహిస్తూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందుకు సాగుతూ అమరులైన పోలీసులను ప్రతి ఏటా గుర్తు చేసుకునేందుకు వారోత్సవాలు జరపడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలతో మరింత మమేకం అవుతూ వారి మన్ననలను పొందేలా పోలీసులు



విధులు నిర్వహించాలని సూచించారు. రక్తం గడ్డ కట్టే చలిలో దురాక్రమణాలను అడ్డుకొని దేశం కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను ఎప్పటికీ మరువకూడదని హితబోధ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాందాస్ తేజావత్, సాయుధ బలగాల డిఎస్పి వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, సిఐలు కృష్ణ, రాంబాబు, శివకుమార్, జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల ఎస్సై లు, పాఠశాలల విద్యార్థులు, మార్నింగ్ వాకర్స్, సోషల్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 28:

రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ సచివాలయంలో మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... ఆయురారోగ్యాలతో ఉండాలని, పేద ప్రజలకు మీ సేవలు ఎంతో అవసరమని తెలుపుతూ, నియోజకవర్గ ప్రజలతో కలిసి మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్రి యాదవ్, బల్వంత్ రెడ్డి, సంతోష్ యాదవ్, నగేష్, సంద్రపాటి నాగరాజు, తదితరులు హాజరై మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.



## ఛాంబర్‌ను అభివృద్ధి చేసిన వారికే రెండోసారి పట్టంకట్టిన సభ్యులు

- వ్యాపారులు చాంబర్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా...
- నమ్మకంతో గెలిపించిన వారికి సేవకుడిలా పనులు చేస్తా
- తొర్రూరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సరేష్

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 28:

వ్యాపారుల సమస్యల పరిష్కారానికి చాంబర్ ఆఫ్ కామర్స్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని నమ్మకంతో నన్ను 2వసారి గెలిపించిన వారికి సేవకుడిలా పనులు చేస్తానని తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ అన్నారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ లో జరిగిన ఎన్నికలలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా 2వసారి మచ్చ సురేష్ 180 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కార్యదర్శిగా 79 ఓట్ల మెజారిటీతో తల్లాడి హిరాధర్, కోశాధికారిగా 86 ఓట్ల మెజారిటీతో మణికంఠ శ్రీను లు గెలుపొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాగా గెలుపు కోసం కృషి చేసిన వారందరికీ ఋణపడి ఉంటామని వ్యాపారుల సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా మరియు చాంబర్ ఆఫ్ కామర్స్ ను ఈ రెండు సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని మరో 2 సంవత్సరాల్లో కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తానని అన్నారు. మా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.




## ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్త వహించండి

- చదువుకునే సమయంలో చెడు ఆలోచనలను తావివ్వద్దు
- అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియాను ఉపయోగించాలి
- గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలపవద్దు
- మహబూబాబాద్ ఉమెన్ సెల్ మరియు షీ టీం ఎస్సై: సునంద

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు-అక్టోబర్ 28:

గౌరవనీయులు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ శ్రీ జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో మహబూబాబాద్ షీ టీమ్స్ ఎస్సై సునంద మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల నందు ఫ్రెషర్స్ డే పార్టీ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ప్రసుల్లా మేడం గారి ఇన్విటేషన్ మేరకు విద్యార్థినిలకు షీ టీమ్స్ గురించి అవగాహన కార్యక్రమంను, ప్రెషర్స్ డే పార్టీలో భాగంగా ది: 28 -10 -2024 న విద్యార్థినిలకు మహిళల భద్రత మరియు రక్షణ ర్యాగింగ్ మరియు హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు డ్రగ్స్ మొత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎవరైనా ఈవ్ టీజింగ్ నకు గురైనప్పుడు ఎలా సంప్రదించాలి, పిటిషన్ ని ఏ విధంగా ఇవ్వాలి, మొదలగు వాటి గురించి అవగాహన కల్పించారు. మహిళలు మరియు బాలికలు మొబైల్లో ఫోటో మార్ఫింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో సెల్ఫోన్లో ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఇటువంటి ఆన్లైన్ మోసాలకు గురి కాకుండా మిమ్మల్ని మీరే కాపాడుకోవాలని, ఆన్లైన్లో వివిధ యాప్ లో మీ ఫోటోస్ పెట్టుకోవద్దు అని, దానివల్ల మీ ఫోటోలను మార్ఫింగ్ చేసి ఆడపిల్లల్ని లైంగికంగా వేధిస్తుంటారు కాబట్టి విద్యార్థినిలు కేవలం భవిష్యత్తు మీదనే దృష్టి పెట్టాలి తప్ప మరే ఇతర వ్యామోహాలకు ఆకర్షణలకు గురి కావద్దని షీ టీం ఎస్ఐ సునంద గారు సూచించారు. విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల మొత్తంగా ఉండాలని, బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో, చౌరస్తాలలో, బస్టాండ్, రైల్వే స్టేషన్ ముఖ్యమైన టెంపుల్స్ ,పార్కులు ప్రాంతాలలో నిరంతరం షీ టీంలు పనిచేస్తాయని బాధితులు100 లేదా షీ టీం నెంబర్ అయినా 8712656 935,7901142009 నెంబర్లకు కానీ ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు. భరోసా కోఆర్డినేటర్ జోష్నా మేడం ఒకసారి చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసుల్ల మేడం మరియు వారి యొక్క అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది అరుణ పార్వతి మరియు రమేష్, భరోసా సపోర్ట్ పర్సన్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి పొంగులేటికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 28:

సోమవారం హైదరాబాద్ తన నివాసం లోని రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణం,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు.



## ఉచిత చేపల పంపిణీ..

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు, అక్టోబర్ 28:

ములుగు జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఈరోజు అనగా తేదీ 28,10, 2024 గోవిందరావుపేట మండలంలోని 23 చెరువులకు గాను 1,22,850 ఉచిత చేప పిల్లలను 100% సబ్సిడీతో 3 సొసైటీలకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మత్స్యశాఖ సహకార సంఘాల ఉపాధ్యక్షులు పులు గుజ్జు వెంకన్న మత్స్యశాఖ ములుగు జిల్లా ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ రమేష్ ఫిషరీస్ అసిస్టెంట్ మౌనిక నిహారిక గోవిందరావుపేట లు పంచాయతీ సెక్రెటరీ మత్సశాఖ సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూర్ డిఎస్పీగా పదవీ బాధ్యతలు చేపట్టిన టి.కృష్ణ కిషోర్

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 28:

వనపర్తి డిఎస్పీగా విధులు నిర్వహించిన డిఎస్పీ కృష్ణ కిషోర్ తొర్రూర్ డిఎస్పిగా నియమితులై పదవ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# శ్రీరామ్ నగర్ లో హాస్టల్స్ ను నిషేదించాలని నిరసన

## కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**నేటి ఫోకస్ న్యూస్ శేరిలింగంపల్లి :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గల కొండాపూర్ డివిజన్ లోని శ్రీరాం నగర్ ఏ బ్లాక్ కాలనిలో హాస్టల్స్ ఏర్పాటు ను నిరసిస్తూ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజు కాలనిలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ కమర్సియల్ హాస్టల్స్ ఏర్పాటు వల్ల కాలనిలో నివాసం ఉండే సాధారణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు తాగడానికి నీరు సరిపోవడం లేదని, డ్రైనేజి సమస్య ఏర్పడుతుందని అన్నారు. హాస్టల్స్ లో ఉండే వారు రాత్రుల్లో తాగి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, గొడవలు, దొంగ తనాలు జరుగుతున్నాయని, మత్తు పదార్తాలకు అలవాటు పాడి కాలనిలో న్యూసేన్స్ సృష్టిస్తున్నారని, జీ. హెచ్. ఎం. సి, పోలీసులకు పిర్యాదులు కూడా చేశామని అన్నారు. ట్రాఫిక్




సమస్య తో పాటు పార్కింగ్ సౌకర్యాలు లేకపోవడం తో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. హాస్టల్స్ ఏర్పాటు కు కాలనీ వాసులు తమ ఇండ్లను హాస్టల్స్ కు ఇవ్వొద్దని కాలనీ వాసులకు విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి సి బ్లాక్ అసోసియేషన్ సభ్యులు కూడా పూర్తి మద్దతు నిస్తున్నట్లు తెలిపారు. హాస్టల్స్ వద్దు, రెసిడెన్సియల్ ముద్దు అని స్లొగన్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ లక్ష్మి, వాణి, వరాలు, శ్రీదేవి, లక్ష్మి, మాదవి, కవిత, శ్రీదేవి, దేవిక, వర్కింగ్ ప్రెసిడెంట్ మేడిశెట్టి రాము, ప్రసాద్ రావు, శ్రీనివాస్, మల్లేష్, రమణ, చంద్రమౌళి, తిరుపతి, నర్సింహా రెడ్డి, రవి, భాస్కర్ రావు, అవుదేశ్ నారాయణ, బంగారెడ్డి, పాత్రుడు, ఈశ్వరయ్య, పుల్లయ్య, కృష్ణ మూర్తి, సంజీవ రెడ్డి, మల్లయ్య, నాగేశ్వర్ రావు, మూర్తి, మహేందర్ సింగ్, ఉన్ని, రఫీ, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్) అక్టోబర్ :28**

సదాశివపేట లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సదాశివపేట మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు 9,80,000 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు అనారోగ్యానికి గురై దవఖాన ఖర్చులు పెట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ డబ్బులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు గత 2014 నుండి ఇప్పటివరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని మరియు పట్టణాల్లోని పేద ప్రజలకు స్కీము ఎంతో ఉపయోగపడిందని అన్నారు మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య ఖర్చుల నిమిత్తము అలుపెరగకుండా ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్నందుకు శాసనసభ్యులు చింత ప్రభాకర్ అన్న కు మండల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి,మాజీ ఎంపిటిసిలు మాధవరెడ్డి,, సుధాకర్, అల్లం లలిత, సత్యనారాయణ, రాములు,మాజీ సర్పంచులు నవీన్ కుమార్, లక్ష్మారెడ్డి,నరేష్ గౌడ్, హరిపొద్దీన్, నాగేష్ కుమార్, శేఖర్, సలావుద్దీన్, దశరథ్, కరుణాకర్,సత్యమ్, సంగన్న, డైరెక్టర్ విట్టల్ రెడ్డి ,నాయకులు రాజశేఖరెడ్డి, నర్సింలు యాదయ్య, శ్రీశైలం, జానిమియా, రాందాస్, రవికుమార్,సర్వేశ్వర్, యాదగౌడ్,శంభు ప్రసాద్,మనోహర్, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గ సామాజిక జమిలి ఉద్యమాలే ఓంకార్‌కు ఘన నివాళి

## ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు కామ్రేడ్ యార్లగడ్డ రాంబాబు

**నేటి ఫోకస్ న్యూస్ శేరిలింగంపల్లి**

సమ సమాజ స్థాపనకు మార్క్సిజమే ఏకైక మార్గమని, వర్గ సామాజిక పోరాటాల నిర్మాణమే కామ్రేడ్ ఓంకార్ కి ఇచ్చే ఘన నివాళులు అని ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు అన్నారు. ఆదివారం రోజు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వ్యవస్థాపకులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి పక్షోత్సవాల సందర్భంగా ముజఫర్ అహ్మద్ నగర్ లో జరిగిన ఓంకార్ గారి 16 కార్యక్రమానికి హాజరై ఆయన ముందుగా ఓంకార్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ.. కామ్రేడ్ ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 17 నుంచి 31 వరకు ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై సభలు సదస్సులు జరుగుతున్న సందర్భంగా ఈరోజు ముజఫర్ అహ్మద్ నగర్ లో ఓంకార్ గారి వర్ధంతి కార్యక్రమాన్ని జరుపుతున్నామని తెలియ




జేశారు. ప్రస్తుత రాజకీయాలలో అవినీతి అక్రమాలు ప్రలోబాలు రాజ్యమేలుతున్నాయని నీతి నిజాయితీ విలువలు కనుమరుగై ప్రజలకు చెందాల్సిన సంపద పెట్టుబడుదారులు పాలకులు మమేకమై దోచుకు తింటున్నారని ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తున్నారని ఇలాంటి పరిస్థితులలో విలువలతో కూడిన ప్రజా జీవితాన్ని గడిపి కష్టజీవులకు కావలసిన అవసరాలైన భూమి భుక్తి ఉపాధి విద్యా వైద్యం తదితర సౌకర్యాలు కల్పించడం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమని ఓంకార్ ఆదర్శాల ను ఆశయాలను పునికి పుచ్చుకొని దోపిడిదారులైన పెట్టుబడిదారులకు భూస్వాములకు వారికి అండగా నిలిచే పాలకులకు వ్యతిరేకంగా వర్గ సామాజిక ఉద్యమాలను నెలకొల్పాలని వర్గ సామాజిక ఉద్యమాల బలోపేతమే కామ్రేడ్ ఓంకార్ కి అర్పించే ఘనమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం అనిల్ కుమార్ ఎం రాములు, ఎం రాజు ,రవీందర్ రెడ్డి, అంగడి పుష్ప, తుడుం పుష్పలత, ఇందిరా, శివాని, సుల్తానా బేగం రజియా బేగం, శ్రీలత,చెన్నమ్మ , సుజాత, విజయ చందర్, వీరమని పాల్గొన్నారు.

# పి. ఎ. సి చైర్మన్ గాంధీ ఆద్వర్యంలో సమావేశం

**నేటి ఫోకస్ న్యూస్ శేరిలింగంపల్లి**

పి. ఎ. సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి , స్పెషల్ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు పలు ఇతర స్పెషల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు మరియు ప్రత్యేక కార్యదర్శులు 28.10.2024న అసెంబ్లీ భవనాల కమిటీ హాల్ నెం.1లో. సమావేశంలో గౌరవ సభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాసరెడ్డి , రామరావు పవార్, కూనంనేని సాంబశివరావు, టి.భాను ప్రసాదరావు మరియు అకౌంటెంట్ జనరల్ శ్రీమతి పి. మాధవి , అసెంబ్లీ లేజిస్లేచర్ డాక్టర్.వి నర్సింహా చార్యులు మరియు ఇతర అధికారులు హాజరైనారు. .ఈ సమావేశంలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి కొత్తగా ఎన్నికైన చైర్మన్ %ద% సభ్యులు మరియు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమను తాము పరిచయం చేసుకున్నారు.

**పి.ఎ.సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రసంగం**

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశానికి విచ్చేసిన గౌరవ కమిటీ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతికుమారి , తెలంగాణ అకౌంటెంట్ జనరల్, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు, ప్రిన్సిపల్ సెక్రటరీలు మరియు సెక్రటరీలు, లెజిస్లేచర్ సెక్రటరీ మరియు ఇతర అధికారులందరికీ నా నమస్కారములు.

సెప్టెంబరు, 2024లో ఏర్పాటైన పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి ఇది రెండవ సమావేశం. శాసనపరిషత్తు చైర్మన్ మరియు గౌరవనీయులైన శాసనసభ సభాపతి ల అధ్యక్షతన సెప్టెంబరు 21, 2024న మేము కమిటీ యొక్క మొదటి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.

కాగ్ నివేదికలలో ఉన్న ఆడిట్ పేరాల పెండెన్సీ గురించి మరియు కమిటీ యొక్క మునుపటి నివేదికలలో చేసిన సిఫారసులపై తీసుకున్న చర్యల గురించి చర్చించడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు మరియు కార్యదర్శులతో ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. రాష్ట్ర శాసన మండలికి సీఏజీ నివేదికలు సమర్పించడం, ఈ నివేదికలను పి.ఏ.సి. పరిశీలించడం మరియు సీఏజీ గమనించిన అంశాలపై వివరణ ఇవ్వడంలో సంబంధిత శాఖల ప్రతిస్పందన.. వంటి మూడు ముఖ్యమైన అంశాల గురించి నేను ప్రస్తావించదలచుకున్నాను. మీ అందరికీ తెలిసినట్లుగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 151(2) ప్రకారం రాష్ట్రాలకు సంబంధించిన సీఏజీ నివేదికలు ప్రతి సంవత్సరం రాష్ట్ర శాసనసభ ముందు ఉంచబడతాయి.

ఈ నివేదికలు ఫైనాన్స్ అకౌంట్స్, అప్రాప్రియేషన్ అకౌంట్స్, జనరల్ అండ్ సోషల్ సెక్టార్, రెవిన్యూ సెక్టార్, ఎకనామిక్ సెక్టార్, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్, లోకల్ బాడీస్ మరియు స్టేట్ ఫైనాన్స్ ఆడిట్లకు సంబంధించినవి.సీఏజీ నివేదికలలో ఫైనాన్షియల్ ఆడిట్, పెర్ఫార్మెన్స్ ఆడిట్ మరియు కాంప్లయన్స్ ఆడిట్లకు సంబంధించిన అంశాలు పొందుపరచబడి ఉంటాయి. 2021-22 మరియు 2022-23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన అకౌంట్స్‌తోపాటు, రాష్ట్ర ఆర్థిక, రెవిన్యూ రంగాలపై కాగ్ నివేదికలు 2024 ఆగస్టు 2న బడ్జెట్ సమావేశంలో శాసనసభకు సమర్పించడం జరిగింది. కాగ్ నివేదికల్లో ఉన్న ఆడిట్ పేరాలకు సంబంధిత విభాగాలు సమర్పించిన వివరణాత్మక నోట్సు మరియు కమిటీ యొక్క మునుపటి వార్షిక నివేదికలలో ఉన్న సిఫారసులపై తీసుకున్న చర్యా నివేదికలను పరిశీలించడంతోపాటు కాగ్ రిపోర్టును పరిశీలనకు చేపట్టడంలో కమిటీ పనిని సులభతరం చేయడానికి ఈ పిఏసి సమావేశాలు దోహదపడతాయి.పి.ఏ.సి. తరచుగా సమావేశమై ఆర్థిక ఆడిట్లపై మాత్రమే కాకుండా, ప్రభుత్వ శాఖల ఆర్థిక పనితీరు మరియు కంప్లయన్స్ ఆడిట్లపై కూడా తన దృష్టిని సారించి, దాని పరిశీలన మరియు ఫలితాలు రాష్ట్ర శాసనసభకు కమిటీ యొక్క నివేదికగా సమర్పించేలా చూసుకోవలసిన బాధ్యత కమిటీకి ఉంది.

# రేవంత్ సర్కార్ పై కృష్ణారావు

# సంచలన వ్యాఖ్యలు

**ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బీఆర్ఎస్ నేతలపై కక్ష సాధింపు సరికాదు**

**ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలను రాజీనామా చేసి ఎన్నికలు నిర్వహించండి**

**కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు**



ఫోకస్ న్యూస్, కూకట్ పల్లి కంటోన్మెంట్ అక్టోబర్ 28:

ప్రభుత్వానికి అభివృద్ధి చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డి పై, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇంట్లో కుటుంబ సభ్యులు పార్టీ చేసుకుంటే, రేవ్ పార్టీ అని బద్నాం చేయడం సరైన పద్ధతి కాదు అని, ఇలాంటి ఆధారాలు చూపకుండా ఇలాంటి వాక్యాలు చేయడం సరికాదు అని హెచ్చరించారు. కేటీఆర్ హైదరాబాదు నగరాన్ని అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేస్తుందని, కెసిఆర్ కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేక ఇలాంటి బురద జల్లే ఘటనాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. పోలీసుల భార్యలు నయం చేయాలనే రోడ్లపై ధర్నాలు చేస్తే బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ కి కనబడదు, ఇంట్లో కుటుంబ సభ్యులు పార్టీ చేసుకుంటే మాత్రం గంటలోపే ప్రెస్ మీట్ పెట్టి తిట్టడం, కాంగ్రెస్ బిజెపి పార్టీల వైఖరి ఒకటేనని మరోసారి రుజువు చేశారని అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీల డ్రామాలు ప్రజలందరూ చూస్తున్నారని త్వరలోనే ఈ పార్టీలకు బుద్ధి చెప్తారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీలో చేరిన పదిమంది ఎమ్మెల్యేలను రాజీనామా చేయమని చెప్పండి మళ్లీ ఎన్నికలు పెడితే ఏ పార్టీకి ప్రజలు తీర్పిస్తారు అర్థమవుతుందని హెచ్చరించారు.



## పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శాంసన్ రాజు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 28:

రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా, శాంసన్ రాజు ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శాంసన్ రాజు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, శాంసన్ రాజు లు సచివాలయంలో మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాంసన్ రాజు మాట్లాడుతూ...ఆయురారోగ్యాలతో ఉండాలని, పేద ప్రజలకు మీ సేవలు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంద్రపాటి నాగరాజు, మంగళ్ నాగేష్, అన్న నగర్ మురళి, అస్రాఫ్, మహేష్, వరప్రసాద్, పండు, అక్బర్, రాహుల్, నర్సింగ్, వెంకట్, సంపత్, హరీష్, నిశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదం జీవితం ప్రజా సేవకే అంకితం ఇదే నిదర్శనం

**దొమ్మాటి శివకుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు...**



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 28:

సికింద్రాబాద్ నియోజకవర్గంలోని ఏ సమస్యలు ఉన్న తక్షణమే స్పందించే వ్యక్తి ఆదం సంతోష్ కుమార్ అని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దొమ్మాటి శివకుమార్ అన్నారు. సోమవారం సికింద్రాబాద్ ప్రాంతంలోని వివిధ కాలనీలలో అనేక సమస్యలు ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ బస్తీ సమస్య చెప్పగానే వెంటనే స్పందించి, ఆదం భరత్ కుమార్ బస్తీ సమస్యలు అడిగి తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. బస్తీ సమస్యలను పరిష్కరించినందుకు, బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్, కృష్ణ, ఉపేందర్, విజయకుమార్ తతిదరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది




### మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డిని పరామర్శించిన బండి రమేష్.

ఫోకస్ న్యూస్, బాలానగర్ కంటోన్మెంట్ అక్టోబర్ 28:

కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ బండి రమేష్ పరామర్శించారు. పుష్పరెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురి అయ్యారు. మోకాళ్ళకు ఇటీవలే శస్త్ర చికిత్స చేయించుకున్నారు. దీంతో బండి రమేష్ బాల నగర్ లోని ఆమె నివాసంలో సోమవారం పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమంలో యధావిధిగా చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, దినేష్ కుమార్, శ్రీకాంత్ పటేల్, యుగంధర్ ,అస్లాం, అరుణ్, నయీమ్ ,కిట్టు, మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు అన్నపూర్ణ ట్రేడర్స్ పై చర్యలు తీసుకోవాలి

**-కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన రైతు ఐక్యమత్య సంఘం**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



తమకు నకిలీ వరి వంగడాలు విక్రయించిన వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని వనపర్తి వ్యవసాయ అదనపు సంచాలకులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఉమ్మడి పాలమూరు రైతు ఐక్యమత్య సంఘం సభ్యులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి ఫిర్యాదు చేశారు. ఆత్మకూరు మండలం వీర రాఘవపురం గ్రామానికి చెందిన కొందరు రైతులు పెబ్బేరు పట్టణంలోని అన్నపూర్ణ ట్రేడర్స్ లో 999 ఇండిగో ప్లస్ రకం వరి విత్తనాలను కొనుగోలు చేయగా వాటిలో అధిక శాతం పేరుకు (దొడ్డు రకం) విత్తనాలు విక్రయించాడని వారు ఆరోపించారు. సదరు షాపు నిర్వాహకుడి పై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పాటు రైతులపై దురుసుగా వ్యవహరిస్తున్నారని వారు కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఎద్దు గానుగ నూనె తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన సంగారెడ్డి శాసనసభ్యులు శ్రీ చింత ప్రభాకర్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) అక్టోబర్ :28

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణము వెంకటాపూర్ గ్రామంలో ఎద్దు గానుగ నూనె తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన సంగారెడ్డి శాసనసభ్యులు శ్రీ చింతా ప్రభాకర్ ,ఎద్దు సహాయంతో తయారి చేసినా నూనె ఆరోగ్యానికి చాలా మంచిది అని ఆయన అన్నారు తయారీ కేంద్రం ప్రొప్రైటర్ గొల్ల అనిల్ గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంజన్న గారు, సుధీర్ రెడ్డి, నరేష్ గౌడ్, నాగేష్, బాబుజీ, శ్రీనివాస్ రెడ్డి శంకర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

